www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 24 నవంబర్ 2024
5
అన్నమయ్య

విద్యార్థులతో కలిసి భోజనం తింటున్న కలెక్టర్ శ్రీధర్

అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు కరువు

- అద్దె భవనాల్లో కేంద్రాల నిర్వహణ
- పక్కా భవనాలు లేక ఇబ్బందులు
- ఇరుకు గదులు..అవస్థల్లో విద్యార్థులు
- మౌలిక వసతుల లేమితో అంగన్వాడీ విద్య నిర్వీర్యం
- జిల్లాలో 2,275 అంగన్వాడీ కేంద్రాలు

ప్రజాశక్తి-రాయచోటి

అంగన్వాడీ కేంద్రాలంటే చిన్నపిల్లలకు విద్య నేర్పించే అమ్మబడి లాంటిది. ఇక్కడ పిల్లలకు మొదటగా చదువుకన్నా ఆటపాటలతో వారిని కేంద్రాలకు రప్పించే విధంగా అంగన్వాడీ టీచర్లు వారిని మెప్పించి రప్పించే విధంగా విద్యా బోధన కొనసాగుతూ ఉంటుంది. ప్రభుత్వం వీరికి పౌష్టికాహారం పాటు కోడి గుడ్లు, గర్భిణులకు వైద్య పరీక్షలు, నమోదు, వారికి ప్రతి రోజు పౌష్టికాహారం అందిస్తూ ఉండేవి అంగన్వాడీ కేంద్రాలు. జిల్లాలో 2275 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి. మెయిన్ 1858, మినీ 417, మొత్తం 2275 ఉన్నాయి. మెయిన్ కేంద్రాలకు సొంత భావనాలు 937, అద్దె 611, అద్దె లేకుండా 310, మొత్తం 1858 ఉన్నాయి. మినీ సొంత భవనాలు 93, అద్దె 186, అద్దె లేకుండా 138, మొత్తం 417 భవనాలు ఉన్నాయి. అలాంటి కేంద్రాల్లో ఏ ప్రభుత్వం వచ్చినా కూడా ప్రభుత్వం అనేక రకాల పని ఒత్తిళ్ల వల్ల అంగన్వాడీ కార్యకర్తలు కేంద్రాల్లో విద్యా బోధన కన్నా నిత్యం వారికి ప్రభుత్వ విద్యా బోధన కొంటుపడుతోందిని ఆరోపణలు భారీగా వినపడుతున్నాయి.

జిల్లాలో అంగన్వాడీ కేంద్రాలకు చాలా ప్రాంతాలలో సొంత భవనాలు పూర్తిగా లేవు. చాలా చోట్ల అద్దె భవనాల్లో సాలీ సాలని వసతులు నడుమ కొనసాగుతున్నాయి. అద్దె భవనాలకు కూడా బాడుగలు సక్రమంగా చెల్లించకుండా ఉండటంతో యజమానులు

సుండుపల్లి మండలం ఈడిగపల్లెలో ఆగిన అంగన్వాడీ కేంద్రం

భవనాలు కాళీ చేయాలంటూ చెప్పడంతో వారు దిక్కుతోచని పరిస్థితుల్లో ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా మొత్తం మీద అంగన్వాడీల పరిస్థితి దయనీయంగా ఉంది. అంగన్వాడీలకు రావలసిన వేతనాలు సక్రమంగా అందకపోవడం, వంట చేసేలా నిర్వహణ రావలసిన బిల్లులు కూడా అందకపోవడంతో అప్పులు చేసి ఎంతకాలం తాము మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయాలంటూ చాలామంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో విద్యుత్తు, తాగునీరు, మరుగుదొడ్లు వంటి కచ్చితంగా ఉండాలంటూ ఆదేశాలు జారీ చేస్తున్నారు. చిన్న భవనాలకు ఇలాంటి పరిస్థితులన్నీ ఉండడం చాలా అరుదు. చాలాచోట్ల ఉన్నత పాఠశాలలో అంగన్వాడీ కేంద్రాలు నిర్వహిస్తున్నారు. మరికొన్ని గ్రామాల్లో అయితే పంచాయతీ కార్యాలయాల్లోని వారు చూపించిన స్థలంలో వారి ఆధీనంలో అంగన్వాడీ కేంద్రాలు నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది. కొన్ని కేంద్రాలలో ఇరుకు గదులలో ఉన్నారు. మరి కొన్ని చోట్ల అయితే శిధిలావస్థలో ఉన్న భవనాలలో అంగన్వాడీ కేంద్రాలు నిర్వహిస్తున్నారు.

అక్కడ ఎప్పుడు ఎటువంటి ప్రమాదం ముంచుకొస్తుందో భయం భయంగా వారు విద్యాబోధన సాగించాల్సిన పరిస్థితి నెలకొంది. గత ప్రభుత్వంలో నాడు-నేడు కింద కొన్ని గ్రామాలలో అంగన్వాడీ కేంద్రాలను భవనాలను నిర్మించారు. అవి కూడా చాలా చోట్ల సకాలంలో బిల్లులు అందకపోవడంతో నిర్మాణ పనులు ఆగిపోయాయి. కోటమి ప్రభుత్వం ఏర్పడి 5 నెలలు గడిచిన కూడా ఇప్పటి వరకు అంగనవాడీ కేంద్రాలకు భావన నిర్మాణాల కోసం బడ్జెట్ కేటాయించకపోవడం శోచనీయం. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు స్పందించి జిల్లా వ్యాప్తంగా సొంత అంగన్వాడీ భవన నిర్మాణాలను కేంద్రాలను ఏర్పాటు చేయాలని గర్భిణులు, విద్యార్థుల తల్లిదండ్రులు, అంగన్వాడీలు కోరుతున్నారు.

సొంత భవనాలను ఏర్పాటు చేయాలి

జిల్లాలో అద్దె భవనాల్లో అంగన్వాడీ కేంద్రాలు ఎక్కువగా ఉన్నాయి. ప్రభుత్వాలు మారినా అంగనవాడీ కార్యకర్తలు కష్టాలు మారడం లేదు. కొన్ని కేంద్రాలలో మౌలిక వసతులు లేక విద్యార్థులు, గర్భిణులు, బాలింతలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం స్పందించి అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించాలి.

- పి.రాజేశ్వరి, జిల్లా కార్యదర్శి, అంగనవాడీ యూనియన్, రాయచోటి.

ప్రభుత్వ భవనాల్లోనే ఉండాలి

జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాలు ప్రభుత్వ భవనాలలో ఉండాలి. అందుకోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి దశల వారిగా పూర్తి చేసి అంగన్వాడీలపై అద్దె భారాలకు స్వస్తి చెప్పాలి. గత ప్రభుత్వంలో అంగనవాడీ భవనాలకు పని చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాలి. పెండింగ్‌లో ఉన్న బిల్లులు కూడా వెంటనే చెల్లించాలి.

- ఎ.రామాంజులు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి, రాయచోటి.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి : కలెక్టర్

ప్రజాశక్తి- కలకడ

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కలెక్టర్ చామకూరి శ్రీధర్ అన్నారు. శనివారం మండలంలో సుడిగాలి పర్యటన నిర్వహించారు. మొదట మండల కేంద్రమైన కలకడ వెలుగు కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేసి మండల అభివృద్ధికి ప్రతి అధికారి కష్టపడి పని చేయాలని ఆదేశించారు. ప్రజలతో మమేకమై ప్రజలకున్న సమస్యలను సానుకూలంగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం స్థానిక అక్కన్నగారికోటకు వెళ్లే దారిలో నిర్మిస్తున్న హౌసింగ్ లేఅవుట్‌ను పరిశీలించి ఎన్ని ఇండ్లు పూర్తి స్థాయిలో నిర్మాణాలు చేపట్టారు ఇంకా ఎన్ని ఇండ్లు నిర్మాణాలను చేపట్టాలన్న విషయాలను సంబంధిత అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఇసుక, ఇటుకలు ఇంటి నిర్మాణాల్లో నాణ్యతను పరిశీలించి లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. లేఅవుట్లకు దారి సమస్య ఉన్నట్లు లబ్ధిదారులు తెలియజేయడంతో సంబంధిత పంచాయతీరాజ్ ఇరిగేషన్ ఏరియాలతో కలెక్టర్ మాట్లాడుతూ దారి సమస్యపై నివేదికలను సమర్పించాలని ఆదేశించారు. బాటవారిపల్లి పంచాయతీ కె.మాదిగపల్లిలోని అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి పరిశుభ్రతపై పిల్లల క్రమశిక్షణపై సంతృప్తి చెంది విద్యార్థులకు చాక్లెట్ పంచిపెట్టారు. అనంతరం బాటవారిపల్లి పంచాయతీ కొత్తగాండ్లపల్లిలో ఉన్న బాలికల గురుకుల పాఠశాలను అకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. పాఠశాలలో మెనూ ప్రకారం భోజనాలు వడ్డిస్తు న్నారా లేదా అని ఆరాతీశారు. గురుకుల పాఠశా లలో ప్రిన్సిపల్ ప్రవర్తనపై ఆగ్రహం వ్యక్తం చేశారు పాఠశాలలో ప్రిన్సిపల్‌గా ఉన్నప్పటికీ పాఠశాలపై అవగాహన కలిగి ఉండకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు పాఠశాలను వడ్డిస్తున్న భోజనాలు సరైన రీతులో లేకపోవడంపై ప్రిన్సి పల్‌కు అవగాహన రాహిత్యంతో ఎలాగా ప్రవర్తిస్తున్నారని మీ ఇండ్లలో అయితే పిల్లలకు ఇలాంటి భోజనాలు వడ్డిస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం విద్యా ర్థులకు ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుని వారికి అవసరమైన దుప్పట్లు సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని ఎంఇఒ మునీంద్ర నాయక్‌ను ఆదేశించారు. విద్యార్థులకు నీటి సమస్య ఉన్న విషయం గుర్తించి తాగునీటి ఆర్వో ప్లాంట్‌ను మరమ్మతులు చేయించి నీటిని సరఫరా చేయాలని నాగరాజ నాయక్‌ను ఆదేశించారు. ఆర్వో ప్లాంట్‌కు తగినంత విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో విద్యుత్ ఎఇ రాజశేఖర్‌ను ఆదేశించారు. గురుకుల బాలికల పాఠశాల అద్దె భవనం రేకుల షెడ్డులో ఉన్న దుస్థితిని గుర్తించిన కలెక్టర్ వీలైనంత తొందరలో ప్రభుత్వ భవన నిర్మాణానికి ఆదేశాలు జారీ చేయడం జరుగుతుందని విద్యార్థులకు హామీ ఇచ్చినట్టు తెలిపారు. బాలికలతో కలిసి కలెక్టర్ సహపంక్తి భోజనాలు చేయడం అందరిని ఆకట్టుకుంది. అనంతరం విద్యార్థులకు చాక్లెట్లు పంచి పెట్టారు. అక్కడ నుండి ఎర్రకోటపల్లి పంచాయతీ వెంకటగారిపల్లె వద్ద పల్లెపండగ పథకం ద్వారా నిర్మిస్తున్న సిసి రోడ్డును పరిశీలించి నాణ్యతతో నిర్మాణాలు చేపట్టాలని పంచాయతీరాజ్ డిఇ మధుసూదన్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శివయ్య, డిఆర్‌డిఎ పీడీ సత్య నారాయణ, డ్వామా పీడీ వెంకటరత్నం, జిల్లా సర్వేయర్ గురువారెడ్డి, పంచాయతీరాజ్ ఎస్ఇ దయాకర్‌రెడ్డి, తహశీల్దారు ఫణి కుమార్, ఎంపిడిఒ అబ్దుల్ రహీం, హౌసింగ్ ఇన్‌ఛార్జి ఎఇ నాగముని నాయక్, ఎంఇఒ మునీంద్ర నాయక్, ఎపిఎం పురుషోత్తంరెడ్డి, ఎపిఒ చెన్నకేశవులు, పిఆర్ ఎఇ రూప్ సాగర్ ఆర్డబ్ల్యూఎస్ ఎఇ నాగరాజా నాయక్, ఐసిడిఎస్ పీడీ సుగుణ, సిడిపిఒ రాజమ్మ, సచివాలయ సిబ్బంది, ఉపాధి, వెలుగు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

26న మహాధర్నాను విజయవంతం చేయాలి

గుర్రంకొండ : మహాధర్నా కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-గుర్రంకొండ

రైతాంగం కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 26న రాయచోటిలోని కలెక్టరేట్ కార్యాలయం ముందు నిర్వహించబోవు మహాధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.శ్రీనివాసులు పిలుపునిచ్చారు. శనివారం సిఐటియు మండల సమావేశం జిల్లా కార్యదర్శి మెహరాజ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. అనంతరం కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగ పరిశ్రమలను కారుచౌకగా కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టే చర్యలను కేంద్ర ప్రభుత్వం వేగవంతం చేస్తున్నదని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగాలన్నింటిలోనూ అదానీ, అంబానీల ఉద్యోగులను సలహాదారులుగా నియమించిందని తెలిపారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరించడానికి నిర్ణయించి, కార్మిక వర్గం 3 సంవత్సరాల నుండి ప్రతిఘటించడంతో ఫ్యాక్టరీని ఇబ్బందులపాలు చేస్తున్నదన్నారు. ప్రజలు బ్యాంకుల్లో దాచుకుంటున్న డిపాజిట్లు అన్నింటిని కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం వినియోగిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు అమలు పరచడం లేదని, సుప్రీంకోర్టు చెప్పినా స్కీమ్ వర్కర్లను, అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్న భోజన కార్యకర్తలను కార్మికులుగా గుర్తించడం లేదని, ఎంతకాలం పని చేసినా కార్మికులను పర్మినెంట్ చేయడం లేదని, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, ట్రైనీ గౌరవ వేతనం పేర్లతో కార్మికులను అత్యంత దోపిడీకి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం రద్దు చేసి నాలుగు కార్మిక కోడ్లు ప్రవేశపెట్టిందని దుయ్యాబట్టారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానం పోయిందని, 12 గంటల పని విధానం అమలులోకి వచ్చిందని, పని భారం పెరగడంతో పాటు ప్రైవేట్ పరిశ్రమలలో పని భద్రత లేకుండా పోయిందని, ప్రైయివేట్ పరిశ్రమలలో ప్రమాదాలు, కార్మికుల మరణాలు నిత్యక ృత్యం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ జరుగు పోరాటంలో కష్టజీవులు అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. మండల సమన్వయ కమిటీ కన్వీనర్‌గా టి.పద్మశ్రీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో విద్యుత్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు ఎం.నారాయణ, అంగన్వాడీ యూనియన్ నాయకులు విజయకుమారి, మునీశ్వరమ్మ, రెస్మా, ఆశా యూనియన్ నాయకులు అమీరున్నీష, శ్రీలేఖ, కవిత పాల్గొన్నారు.

బి.కొత్తకోట: కలెక్టరేట్ కార్యాలయం ముందు నిర్వహించబోవు మహాధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రామాంజులు, జిల్లా కోశాధికారి టి.హరిశర్మ, ప్రజానాట్యమండలి వెంకటాచలపతి, ఎస్ఎస్ఎ జిల్లా ఉపాధ్యక్షుడు నామాల రమణ, శ్రీనివాసులు, గంగాధర్, పిలుపునిచ్చారు. నగర పంచాయతీ ఆవరణంలో కరపత్రాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో పెద్దతిప్పసముద్రం మండలంలోని గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సురేంద్ర బాబు, గ్రామ సేవకులు శంకర్, అంగన్వాడీలు సరస్వతి, గాయత్రి పాల్గొన్నారు.

ఎఐటిఎస్‌కు న్యాక్ ఏ ప్లస్ గ్రేడ్

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలకు న్యాక్ ఎప్లస్ గ్రేడ్ వచ్చినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.ఎం.వి.నారాయణ పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ వారు ఏగ్రేడ్ ఇవ్వడం గర్వించదగ్గ విషయమన్నారు. విద్యా రంగాలలో ఉన్నత ప్రమాణాలు పాటించినందుకు ఈ గౌరవం దక్కిందన్నారు. గుణాత్మక విద్య, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, ఆధునిక సౌకర్యాలు, పరిశోధన రంగాలలో నాణ్యతకు నిదర్శనంగా కళాశాలకు ఏగ్రేడ్ వచ్చిందన్నారు. ఈ విజయాన్ని సాధించడానికి తోడ్పడిన డీన్ ఆఫ్ అకడమిక్స్ డాక్టర్ ఎన్.మల్లిఖార్జున రావు, ఐక్యుఎసి సెల్ కో-ఆరినేటర్ కె.అజయ్ కుమార్‌రెడ్డి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందికి ప్రిన్సిపల్ డాక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల వ్యవస్థాపకులు డాక్టర్ చొప్పా గంగిరెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలకు ఏగ్రేడ్ లభించడం గొప్ప విజయమన్నారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలు, వారి భవిష్యత్తును మెరుగుపరచడంలో తమ విధేయతకు నిదర్శనమన్నారు. కళాశాల ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ చొప్పా అభిషేక్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధికి తమ కళాశాలలో అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. ఏగ్రేడ్ రావడం పట్ల డీన్లు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎంవిఎస్ పద్మజ

సబ్ జైల్‌ను పరిశీలిస్తున్న జడ్జి పద్మజ

ప్రజాశక్తి-పీలేరు

జాతీయ లోక్ అదాలత్ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకునేందుకు న్యాయవాదులు, పోలీసు అధికారులు సహకరించాలని ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎంవిఎస్ పద్మజ తెలిపారు. డిసెంబర్ 14న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌లో కక్షి దారులు ఎక్కువ కేసులు పరిష్కరించుకునేలా చూడాలని న్యాయమూర్తి స్థానిక సీనియర్ సిహెచ్ కోర్టులో పోలీసు శాఖ అధికారులు, న్యాయవాదులతో వేర్వేరుగా సమావేశాలు జరిపారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ మోటార్ వాహన కేసులు, సివిల్, క్రిమినల్ కేసులు, మెయింటెనెన్స్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, కుటుంబ తగాదాల కేసులు అధిక మొత్తంలో పరిష్కరించుకునేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కె.రవి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎన్.గాయత్రి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు బిసి పురుషోత్తంరెడ్డి, కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్, ఇతర న్యాయవాదులు, పీలేరు అర్బన్ సిఐ యుగంధర్, ఇతర మండల ఎస్ఐలు, ఎక్సైజ్ సిఐ, కోర్టు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు. అనంతరం న్యాయమూర్తులు స్థానిక సబ్ జైల్‌ను సందర్శించారు. సబ్ జైలులో శిక్షణ అనుభవిస్తున్న ఖైదీల సమస్యలను, సౌకర్యాలను, ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సబ్ జైల్ సూపరింటెండెంట్, సిబ్బంది, ఖైదీలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

టౌన్ బ్యాంక్ ఎన్నికల్లో టిడిపి సరికొత్త చరిత్ర

- ఎమ్మెల్యే షాజహాన్ బాషా

ప్రజాశక్తి - మదనపల్లె అర్బన్

టౌన్ బ్యాంకు ఎన్నికల్లో విజయం టిడిపికి అంకితం ఇస్తున్నామని, టౌన్ బ్యాంకు అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని ఎమ్మెల్యే షాజహాన్ బాషా ప్రకటించారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టౌన్ బ్యాంకు డైరెక్టర్లతో కలసి ఎమ్మెల్యే మాట్లాడుతూ వందేళ్ల చరిత్ర కలిగిన టౌన్ బ్యాంకులో వేలాది మంది వ్యాపారులకు, పుర ప్రజలకు పూర్తి స్థాయిలో సేవలు అందించిన ఘనతను సొంతం చేసుకొందని గుర్తు చేశారు. వందేళ్ల చరిత్రలో మొదటిసారి ఎన్నికలు లేకుండా ఏకగ్రీవంగా ఎన్నిక జరగడం ప్రథమమని గుర్తు చేశారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో నాదెళ్ల విద్యాసాగర్ తోపాటు పలువురు పూర్తి సమయం తమ విజయం కోసం నిరంతరం పనిచేశారన్నారు. పార్టీ కూడా వారిని గౌరవించడం జరిగిందని గుర్తు చేశారు. పార్టీలో కష్టపడి పనిచేసే వారు తమతో సమానంగా ఉంటారని పేర్కొన్నారు. పనిచేయని వారికి అంతే గుర్తింపు ఉంటుందన్నారు. విజయం సాధించిన టౌన్ బ్యాంకు చైర్మన్, డైరెక్టర్లకు శుభాకాంక్షలు తెలిపారు. గడిచిన ఐదేళ్ళ వైసిపి పాలనలో ఆర్థికంగా రాష్ట్రం చితికిపోయిందని పేర్కొన్నారు. కేంద్రంలో ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారంలోకి రావడం రాష్ట్రానికి సహాయం అందిస్తుండటంతో పోలవరం పనులు పూర్తి చేయడం కాగానే కృష్ణా డెల్టా బ్యాక్ వాటర్ ద్వారా రాయలసీమ సస్యశ్యామలం అవుతుందని, మూడు పంటలు పండుతాయని పేర్కొన్నారు. దేశానికి ఆదర్శ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు పాలన సాగుతొందని కొనియాడారు. టౌన్ బ్యాంకు నూతన చైర్మన్‌గా ఎన్నికైన నాదెళ్ల విద్యా సాగర్ మాట్లాడుతూ నామినేషన్ వేసిన రోజు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం వందేళ్లలో ఇదే మొదటిసారి అని తెలిపారు. ఎమ్మెల్యే సహకారంతో టౌన్ బ్యాంకు మరింత అభివృద్ధి సాధిస్తుంతుందని పేర్కొన్నారు. రూ.150 కోట్ల లావాదేవిలతో రూ.90 కోట్ల డిపాజిట్లతో ఖాతాదారులకు సేవలు అందుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో టౌన్ బ్యాంకు డైరెక్టర్లు, నాయకులు షంషీర్, నాగూర్ వలి, కలకడ వేణు గోపాల్, రాటకొండ శ్రీనివాసులు నాయుడు, రాజేష్, జంగాల శ్రీనివాసులు, అన్వర్ బాషా, జెసిబీ వేణు, ఎంపిటీసి దేవేంద్ర, మంజునాథ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తపాలా శాఖలో నగదు బదిలీ పథకాలు

- సబ్ డివిజన్ పోస్టల్ అధికారి అమర్‌నాథ్

ప్రజాశక్తి-రాయచోటి

మాట్లాడుతున్న అమర్‌నాథ్

నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఎన్‌సిఐ) లింకింగ్ స్టేటస్ ద్వారా ప్రభుత్వ నగదు బదిలీ పథకాలను తపాలా శాఖ నుంచి పొందవచ్చని సబ్ డివిజన్ పోస్టల్ అధికారి అమర్‌నాథ్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ పోస్ట్ ఆఫీస్ సేవలను మరింత మెరుగుపరచడానికి ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్, ప్రీమియం సర్వీసును ప్రారంభించిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే మాతృ వందనం, విద్యార్థులకు స్కాలర్‌షిఫ్, ఉపాధి హామీ నగదు బదిలీ, రైతు భరోసా, పిఎం కిసాన్, ఇతర పథకాల నగదు బదిలీలు పొందేందుకు పోస్ట్ ఆఫీస్ ద్వారా అందించే నేషనల్ పెమంట్స్ కార్పోరేషన్ అఫ్ ఇండియా డిజిటల్ అకౌంట్స్ ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సేవలు పొందేందుకు మీ సమీపంలోని పోస్టల్ కార్యాలయానికి వెళ్లి ఆధారకార్డ్, మొబైల్ నెంబర్‌తో పాటు రెండు వందల రూపాయలు చెల్లించి ఈ అకౌంట్‌ను నమోదు చేసుకోవచ్చున్నారు. ఇప్పటికే మున్సిపల్ మండల స్థాయి అన్ని శాఖల అధికారులు కూడా ఇప్పటికే ప్రజలకు అకౌంట్‌ల యొక్క ఆవశ్యకతను కుడా ప్రజలకు వివరించారన్నారు. రాయచోటి పట్టణంలో టిడిపి పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదర్ వలి సహకారంతో బోస్ నగర్‌లో ప్రభుత్వ పథకాల కోసం అకౌంట్ ఓపినింగ్ మేళా నిర్వహించి ప్రజలకు అకౌంట్‌లను నమోదు చేస్తామని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని పుర ప్రజలు ఈ అవకాశాన్ని చాల చక్కగా వినియోగించు కొంటు న్నారన్నారు. రాయచోటి సబ్ డివిజన్ పరిధిలో ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేల పోస్టల్ సిబ్బంది కుడా ప్రజలకు అవగాహనా కల్పించి అకౌంట్‌లు నమోదు చేస్తున్నారని తెలిపారు.

28న రైల్వేకోడూరులో జాబ్‌మేళా

ప్రజాశక్తి-రాయచోటి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్, జిల్లా ఉపాధి కార్యాలయం, డిఆర్‌డిఎ సీడప్ జిల్లా వారి ఆధ్వర్యంలో 28వ తేదీ ఉదయం 10 గంటలకు గ్లోబల్ సర్వీస్ ట్రస్ట్ డాక్టర్ గిరిజమ్మ హాస్పిటల్ రోడ్డు, రైల్వేకోడూరులో ప్రముఖ కంపెనీలతో ఉద్యోగమేల నిర్వహిస్తున్నామని జిల్లా ఉపాధి అధికారి ఎ.సురేష్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళా కార్యక్రమంలో అమర్ రాజా గ్రూప్ కంపెనీలో మిషిన్ ఆపరేటర్, టాటా క్యాపిటల్ కంపెనీలో సేల్స్ రెప్రెసెంటివ్, బ్రాంచ్ మేనేజర్ ఉద్యోగాలకు జాబ్ మేళా నిర్వహిస్తున్నామన్నారు. పైతెలిపిన కంపెనీలలో వివిధ హోదాలలో పనిచేయుటకు వయస్సు 18 నుంచి 30 సంవత్సరాలలోపు వారు ఎస్ఎస్‌సి, ఇంటర్మీడియట్, ఏదైనా డిగ్రీ, పీజీ అర్హతలు పొందిన అభ్యర్థులు వారి యొక్క విద్యార్హతలకు సంబంధించిన ధృవవపత్రాలు, ఫొటోస్ తీసుకుని జాబ్ మేళాకు హాజరుకావాలన్నారు. ఆసక్తిగల మహిళ, పురుష అభ్యర్థులు ఉద్యోగ మేళాలో పాల్గొని అర్హతకు తగ్గ ప్రైవేటు ఉద్యోగం పొందవలెనని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.10 వేల నుండి రూ.20 వేల వరకు హోదాను బట్టి జీతం పొందవచ్చునని తెలిపారు. ఇతర వివరాలకు సెల్ : 8897776368 నెంబరుకు సంప్రదించవలసిందిగా తెలిపారు.

డ్రైవింగ్ లైసెన్స్ పొందడం కనీస బాధ్యత : ఎంవిఐ

ప్రజాశక్తి-పీలేరు

డ్రైవింగ్ లైసెన్స్ పొందడం తమ కనీస బాధ్యతని వాహనదారులు గుర్తుంచుకోవాలని ఎంవిఐ విజయ కుమారి తెలిపారు. శనివారం పీలేరు ఆర్టీఓ కార్యాలయంలో వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందరరేగా ఎంవిఐ మాట్లాడుతూ వాహన చోదకులు విధిగా లైసెన్స్ పొందాలని అన్నారు. రోడ్డు భద్రతా సూత్రాలను కూడా తప్పనిసరి పాటించాలని ఆమె వివరించారు. ద్విచక్ర వాహనాలను హెల్మెట్ ధరించి మాత్రమే నడపాలని, ప్రతి ఒక్కరు తమ భద్రతతో పాటు వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యుల భద్రతను తుంచుకునిబ్ మనసులో ఉంచుకొని రోడ్డు భద్రతలను పాటిస్తూ ప్రశాంత మనసుతో వాహనాలను నడపాలని కోరారు. ప్రమాదం జరిగిన గంటలోపు కాలాన్ని గోల్డెన్ అవర్‌గా భావిస్తారని, ప్రమాదానికి గురైన బాధితులను గుర్తించి, వారిని అత్యవసర వైద్యం కోసం ఆసుపత్రిలో చేర్పిన వారికి ప్రభుత్వం రూ.5000లు బహుమతిగా అందిస్తుందని వారిని గుడ్ సమరిటన్ గా గుర్తించి సన్మానించడం చేస్తారని తెలియజేశారు. తలపుల పి.హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ మాట్లాడుతూ ప్రమాదాలు జరిగినప్పుడు దగ్గర్లోని ఆసుపత్రికి చేర్చడం అందరూ బాధ్యతగా భావించాలన్నారు. ప్రమాదానికి గురైన వ్యక్తి శ్వాస, గుండె చప్పుడును పరిశీలించి అవసరమైతే సిపిఆర్ అందించి వారిని రక్షించాలని కోరారు. కార్యక్రమంలో రోడ్డు భద్రత కమిటీ సభ్యురాలు డాక్టర్ పివిఎస్ లక్ష్మి, డాక్టర్ రాయల సుధాకర్ రాయలు, ఆటో యూనియన్ అధ్యక్షులు బోదేషావలి, గౌరవాధ్యక్షులు ఆతిక షఫీ, ఆర్టీవో ఆఫీస్ సిబ్బంది, వాహన చోదకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంవిఐ విజయకుమారి

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి నరసింహ

మధ్యాహ్న భోజన పథకాన్ని పున:ప్రారంభించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహ

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని పునఃప్రారంభించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సర్వేపల్లి నరసింహ డిమాండ్ చేశారు. రైల్వేకోడూరు పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మండల మహాసభ రమణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలు 472 జూనియర్ కళాశాలలు నడుస్తున్నాయని, 2018లో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు అప్పటి టిడిపి ప్రభుత్వం మధ్యాహ్న బోజన పథకాన్ని ప్రవేశపెట్టారని తద్వారా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరే విద్యార్థుల సంఖ్య పెరిగిందని పేర్కొన్నారు. దూర ప్రాంతాల విద్యార్థులకు ఎంతోఉపయోగపడిందని, కానీ ఆ తర్వాత వచ్చిన 2019లో వైసిపి రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే మధ్యాహ్న భోజన పథకాన్ని ఆపేశారని, విద్యార్థులకు తీవ్ర ఆటంకం, ఇబ్బందులకు గురయ్యారని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎక్కువగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులు, పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువును అభ్యసిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తక్షణమే స్పందించి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు తిరిగి మధ్యాహ్న భోజన పథకాన్ని పున:ప్రారంభించాలని పేర్కొన్నారు. తల్లికి వందనం ఎటువంటి షరతులు లేకుండా చదువుతున్న ప్రతి విద్యార్థికి అమలయ్యే విధంగా నిబంధనలు ఇవ్వాలని పేర్కొన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేసి విద్యార్థులకు కళాశాల వేధింపులు నుండి ఉపశమనం కలిగే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఫీజు బకాయాలను కళాశాలలు అడగద్దని సర్క్యులర్ జారీ చేసినప్పటికీ కొన్ని కళాశాల యాజమాన్యాలు విద్యార్థులను ఫీజులు పేరుతో వేధింపులు తప్పడం లేదన్నారు. ఈ మండల మహాసభలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రమణ, రైల్వేకోడూరు నాయకులు లతీఫ్, దీవిన్, ఆదర్శ్, విక్రమ్, పవన్, జగన్, అభినయ్, భరత్, నవదీప్, అశోక్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పొదుపు సంఘ సభ్యులతో మాట్లాడుతున్న ఎపిఎం ఖాదర్‌వలీ

సబ్సిడీ రుణాలతో ఆర్థికంగా ఎదగాలి : ఎపిఎం

ప్రజాశక్తి-వీరబల్లి

ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ రుణాలతో జీవనోపాధిని ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా ఎదగాలని వెలుగు ఎపిఎం ఖాదర్ వలి పేర్కొన్నారు. శనివారం స్థానిక వెలుగు కార్యాలయంలో జరిగిన మండల మహిళా సమాఖ్య కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ రుణాలతో పొదుపు సంఘాల సభ్యులు ఆదాయ వచ్చే వనరులపై పెట్టుబడులు పెట్టాలని సూచించారు. ఉమెన్ లెడ్ ఎంటర్‌ప్రైజెస్ కింద బ్యాంక్ ద్వారా రూ.లక్ష నుంచి రూ.5లక్షల వరకు సబ్సిడీ రుణాలు ఇప్పిస్తున్నామని చెప్పారు. మండలంలోని గ్రామ సమాఖ్యల సమావేశాలు సక్రమంగా జరిగేటట్లు చూడాలని సిబ్బందిని కోరారు. ఆదివారం నుండి నెల రోజుల పాటు పరిశుభ్రతపై జరిగే కార్యక్రమాలలో సంఘ సభ్యులు పాల్గొని విజయవంతం కోరారు. కార్యక్రమంలో సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మీదేవి, కార్యదర్శి లావణ్య, కోశాధికారి గులాబ్ జాన్,సిసిలు, కృష్ణయ్య, నాగేంద్ర, సుధాకర్, గంగాధర్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

పక్కా గృహాలకు దరఖాస్తు చేసుకోండి

ప్రజాశక్తి-వీరబల్లి

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలంలోని కొత్తగా పక్కా గృహాలు కావలసినవారు ఈనెల 30వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని హౌసింగ్ ఎఇ వెంకటేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని గ్రామ సచివాలయంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్ దరఖాస్తు చేసుకోవాలన్నారు. పిఎంఎవై 2.0 డిమాండ్ ఎంట్రీ 2.0 కింద కొత్త ఇల్లు యూనిట్ విలువ రూ.2.50 లక్షలు ఉంటుందన్నారు. అందుకు కావలసిన పత్రాలు భార్య భర్త ఆధార్ కార్డులు, బ్యాంక్ అకౌంట్, రేషన్ కార్డ్, జాబ్ కార్డ్, మొబైల్ నెంబర్, వారిసంతకము కులము, ఉప కులము, పత్రాలు తీసుకొని సచివాలయం కెళ్లి ఇంజనీరింగ్ అసిస్టెంట్ దగ్గర దరఖాస్తు చేసుకోవాలన్నారు. **రామాపురం:** అర్హులైన అర్హులైన లబ్ధిదారులకు పిఎంఎవై 2.0 పథకం కింద పక్కా గృహాలకు అర్హులైన దరఖాస్తులు చేసుకోవాలని మండల హౌసింగ్ ఎఇ జెన్. ప్రసాద్ తెలిపారు. హౌసింగ్ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ గతంలో హౌసింగ్ పథకం కింద ప్రభుత్వమే ఇంటి స్థలానికి పట్టా ఇచ్చి ఆన్‌లైన్ కాని వారు గ్రామాలలో సొంత స్థలం ఉన్నవారు, సొంత స్థలం ఉండి ఇంటి నిర్మాణం చేపట్టని వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. భార్య భర్తల ఆధార్ కార్డ్, రేషన్ కార్డు, కుల ఆదాయ సర్టిఫికెట్లు, బ్యాంక్ అకౌంట్ పాస్‌బుక్ జిరాక్స్ కాపీలను సోమవారం హౌసింగ్ కార్యాలయంలో అందించాలని తెలిపారు.

కలెక్టర్‌ను సన్మానించిన టిడిపి నాయకులు

ప్రజాశక్తి- కలకడ

జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్‌ను మండలంలోని టిడిపి నాయకులు ఘనంగా సన్మానించారు.మండల కేంద్రమైన కలకడ స్థానిక వెలుగు కార్యాలయంలో కలెక్టర్‌ను దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వై.జిలానీబాషా, ఖాజా హుస్సేన్, జాఫర్ హుస్సేన్, అల్లి, ఎంఎస్ జిలానీబాషా, మహమ్మద్ రఫీ, ఇర్షద్ అలీ, ఇర్ఫాన్‌బాషా, ఇమ్రాన్, ఇనాయతుల్లా, అబ్దుల్ మునాఫ్ ఉన్నారు.

లబ్ధిదారులకు సూచనలు ఇస్తున్న హౌసింగ్ పీడీ శివయ్య

గృహ నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలి

ప్రజాశక్తి-కలకడ

మండలంలోని బాటవారిపల్లి పంచాయతీలో నిర్మిస్తున్న లేఅవుట్‌ను జిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ శివయ్య పరిశీలించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేఅవుట్‌లో ఇంతవరకు నిర్మాణాలు చేపట్టని వాటిని త్వరితగతిన నిర్మాణాలు చేపట్టాలని లబ్ధిదారులకు సూచించినట్లు తెలిపారు. అలా నిర్మాణాలు చేపట్టకపోతే వాటిని రద్దుపరిచి వేరే వారికి మంజూరు చేయడం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో హౌసింగ్ ఇన్‌ఛార్జి ఎఇ నాగముని నాయక్ పాల్గొన్నారు.

తపాలా శాఖలో ఖాతా ఉంటేనే..

గ్యాస్ సబ్సిడీ డబ్బులంటూ పుకార్లు

- తపాలా కార్యాలయానికి బారులు తీరిన మహిళలు

- అనుమానాలను నివృత్తి చేసిన వైసిపి నేత నిస్సార్ అహమ్మద్

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

సూపరింటెండెంట్ నీలిమతో మాట్లాడుతున్న నిస్సార్ అహమ్మద్

తపాలాశాఖలో ఖాతా ఉంటేనే గ్యాస్ సబ్సిడీ డబ్బులు జమ అవుతా యని పట్టణంలో పుకార్లు పుట్టాయి. పట్టణం లోని మహిళలు ప్రధాన పోస్టా ఫీసుకు క్యూ కట్టారు. విషయం తెలుసుకున్న నియో జకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి నిస్సార్ అహమ్మద్ వైసిపి శ్రేణులతో కలిసి హెడ్ పోస్టాఫీసు అసిస్టెంట్ సూపరింటెండెంట్ నీలిమ, హెడ్ పోస్ట్ మాస్టర్ సునందలను వివరణ కోరారు. ప్రజలకు తప్పుడు సమాచారం ఇచ్చి పోస్ట్ ఆఫీస్ లో అకౌంట్లు ఎలా ఓపెన్ చేయించు కుంటారని ప్రశ్నించారు. దీనిపై స్పందించిన పోస్ట్ మాస్టర్ సునంద దీపం 2 పథకం సబ్సిడీ డబ్బులు పోస్ట్ ఆఫీస్ అకౌంట్ లోనే పడుతుందంటూ తాము ఎవరికి చెప్పలేదన్నారు. పోస్ట్ ఆఫీస్ లో అకౌంట్లు తప్పనిసరి అంటూ వచ్చిన సమాచారం పూర్తిగా అవాస్తవమ న్నారు. కేంద్ర. రాష్ట్ర ప్రభు త్వ సంక్షేమ పథకాలు నేరుగా బ్యాంకు ఖాతా లో జమ అవుతాయని, బ్యాంకు ఖాతాలకు ఆధార్ సీడింగ్ తప్పనిసరి అన్నారు. పోస్టాఫీసులో అకౌంట్ ఓపెన్‌తో ఐపిపిబి ఖాతాలో ఆధార్ సీడింగ్, ఎన్ పిఐసి లింకేజ్ ఒకేసారి జరుగు తుండడంతో అకౌంట్లు ఓపెన్ చేసుకుం టున్నారని వివరణ ఇచ్చారు. ఆధార్ సీడింగ్ అయిన మహిళలు వెనుదిరిగారు.

మహారాజశ్రీ రాయచోటి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టు

O.S No.138/ 2021

సంకలి వెంకట్రమణ ...వాది

వర్సెస్

జలక్రిష్ణమూర్తి, తండ్రి జె.నారాయణ,
డో.నెం.44/35-6-22, ప్రకృతి నగర్,
ఊటుకూరు, రాయచోటి రోడ్డు, కడప జిల్లా.
...ప్రతివాది

నోటీసు

వాది పై కేసు మీ మీద పర్మినెంటు ఇంజెంక్షన్ కోరుచూ దాఖలు చేసియున్నారు. పై కేసు 03.12.2024వ తారీఖున మీ హాజరుకుగాను వాయిదా వున్నది. మీరు పై తేదీన పైన తెలిపిన కోర్టు నందు ఉదయం 10:30 గం॥లకు హాజరు కావలసియున్నది. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడుతుంది.

ఇట్లు
టి.రామలింగేశ్వర్ రాజు
అడ్వకేట్

గొర్రెలపై చిరుత దాడి

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

గొర్రెలపై చిరుత పులి దాడి చేయడంతో రెండు గొర్రెలు గాయ పడినట్లు రైతు రాజగోపాల్ తెలిపారు. వివరాల్లోకి వెళితే..ముష్టూరు గ్రామ పరిధిలోని పారేశువారిపల్లె, చల్లావారిపల్లె సమీపంలోగల బోడికొండ, చిడతన గుట్ట, చలిమామిడికొండ ప్రాంతాలలో చిరుత పులి సంచరిస్తున్నాదన్నారు. ఇప్పటికే ఈ ప్రాంతాలలో ఆవుల పైన, గొర్రెల పైన దాడి చేయడం జరిగింద న్నారు. శనివారం పారేశువారిపల్లెకు చెందిన రైతు రాజగోపాల్‌కు చెందిన గొర్రెలను గ్రామ సమీపంలోని చిడతనగుట్టకు దక్షిణం వైపున ఉన్న తన పొ లంలో కుటుంబ సభ్యులు మేపుతుండగా శనివారం సాయంత్రం 4.20 గంటల ప్రాంతంలో ఒక్కసారిగా చిరుత గొర్రెల పై దాడి చేసిందని చెఅప్పరు. దాడిని గమనించిన కుటుంబ సభ్యులు బిగ్గరగా అరవడంతో పులి గొర్రెలను వదిలిపెట్టి వెళ్లిపోయిందన్నారు. చిరుత పులి దాడిలో రెండు గొర్రెలు గాయపడ్డాయని తెలిపారు. వెంటనే అటవీ శాఖ అధికారులకు తెలిపామని తెలిపారు. అటవీశాఖ అధికారులు మాట్లాడుతూ చిరుత సంచారంతో జరుగుతున్న సంఘటనలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లామన్నారు. ప్రజలు భయభ్రాంతులకు గురి కాకుండా ధైర్యంగా ఉండాలని అన్నారు. అటవీశాఖ ఉన్నతాధికారులు చిరుత సంచారం పై మరింత నిఘా ఉంచడానికి ప్రత్యేకంగా దృష్టి సారిస్తూ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. చిరుత పులిని అటవీశాఖ అధికారులు బంధించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

చిరుతపులి దాడిలో గాయపడిన గొర్రెలు

కార్యకర్తల కృషితోనే సభ్యత్వాల్లో టాప్ : 'సుగవాసి'

సుబ్రమణ్యంను సన్మానిస్తున్న టిడిపి కార్యకర్తలు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

కార్యకర్తల కృషితోనే రాజంపేట నియోజకవర్గం సభ్యత్వాలలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉందని రాజంపేట నియోజకవర్గ టిడిపి నాయకులు సుగవాసి బాలసుబ్రమణ్యం పేర్కొన్నారు. నియోజకవర్గంలో సభ్యత్వాలు 85 వేలు దాటిన సందర్భంగా శనివారం అసెంబ్లీ కార్యాలయంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. కేకు కోసి ఒకరికొకరు తినిపించుకున్నారు. కార్యకర్తలు సుగవాసి బాలసుబ్రహ్మణ్యం ను శాలువా, గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సుగవాసి మాట్లాడుతూ రాష్ట్రంలో కోటి సభ్యత్వాలతో టిడిపి దేశంలోనే అగ్రగామిగా నిలవనుందని అన్నారు. రాజంపేట నియోజకవర్గం రాష్ట్రంలోనే టాప్‌లో ఉండబోతుందని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గంలో వచ్చిన ఓట్ల సంఖ్య 85 వేలని, ప్రస్తుతం సభ్యత్వాలు సైతం 85 వేలు దాటాయని అన్నారు. గత వైసిపి పాలనను ప్రజలు చీదరించుకొని స్వచ్ఛందంగా టిడిపి సభ్యత్వాలు పొందేందుకు ప్రజలు ముందుకొస్తున్నారని అన్నారు. టిడగిపికి కార్యకర్తలే వెన్నెముక అని, వారందరి సహకారంతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో టిడిపి విజయకేతం ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలకు ఇప్పటినుంచే సమాయత్తం కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి లీగల్ సెల్ అధ్యక్షులు తరిగోపుల లక్ష్మీనారాయణ, గీతాంజలి విద్యాసంస్థల అధినేత ఎస్వీ రమణ, మాజీ మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు నాయుడు, తలిశెట్టి రమేష్, ప్రేమ్ కుమార్, జడ శివ, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

'ఉపాధి' కూలీల సంఖ్య పెంచాలి : పీడీ

ప్రజాశక్తి-కలకడ

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో కూలీల సంఖ్య పెంచాలని డ్వామా పీడీ వెంకటరత్నం సిబ్బందిని ఆదేశించారు. శనివారం మండలంలోని బాలయ్యగాపల్లి పంచాయతీ ఎర్రయ్యగారిపల్లి సమీపంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించినట్లు తెలిపారు .పంచాయతీ లోని చిన్న ఒడ్డు సమీపంలో జరుగుతున్న మినీ పశువుల షెడ్డు నిర్మాణాన్ని తనిఖీ చేశారు. పశువుల షెడ్డు నిర్మాణాన్ని నాణ్యతతో నిర్మించాలని ఆదేశించినట్లు తెలిపారు. ఉపాధి కూలీలు ఎక్కడ అడిగితే ఆ ప్రాంతంలో కూలీలు కల్పించాలని చెప్పారు. జాబ్ కార్డు లేని వారిని గుర్తించి వారికి జాబు కార్డులు మంజూ రు చేయాలని పేర్కొన్నారు. ఉపాధి కూలీలకు ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పనులలో భాగంగా వారికి లబ్ధి చేకూరేలా పనులు కల్పించి కూలీలకు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కలకడ, కెవిపల్లి మండలాలకు సంబంధించిన ఉపాధి హామీ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలోఎపిఒ చెన్నకేశవులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి పనులను పరిశీలిస్తున్న పీడీ

మల్లయ్య కొండపై స్థలాలు పరిశీలన

మల్లయ్యకొండను పరిశీలిస్తున్న డిఎఫ్ఒ జగన్నాథ్‌సింగ్

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

మండల కేంద్రానికి సమీపంలోని మల్లయ్య కొండపై వెలసిన శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జునస్వామి ఆలయాన్ని శనివారం అన్నమయ్య జిల్లా అటవీశాఖ అధికారి జగన్నాథ్ సింగ్ సందర్శించారు. పూజారి ఈశ్వరప్ప, మల్లికార్జునులు స్వాగతం పలికి , స్వామివారికి ప్రత్యేక అలంకరణతో పూజలు అభిషేకాలు నిర్వహించి స్వామి వారి దర్శనం కల్పించారు. సాంప్రదాయంగా తీర్థ ప్రసాదాలను అనంతరం అనంతరం డిఎఫ్ఒ కొం డపై చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు ఎంపిక చేసిన స్థలాలను పరిశీలించారు. గౌరమ్మ ఆలయం వద్ద వ్యూ పాయింట్ (వాచ్ టవర్), నగరవనం పార్క్ ఏర్పాటు, భక్తుల సౌకర్యం కోసం మరుగుదొడ్ల నిర్మాణం, గౌరమ్మ ఆలయం వరకు నీటి సౌకర్యం కల్పనకు, పైప్‌లైన్ ఏర్పాటు తదితర అంశాలపై ఎఫ్ఆంఒ ప్రసాద్‌రావుతో చర్చించారు. ఇంజినీరింగ్ అధికా రుల ద్వారా వెంటనే అంచనా నివేదికలను పంపాలని ఆదేశించారు. ఆయన వెంట ఎఫ్ ఎస్ఒ రెడ్డి ప్రసాద్, ఎఫ్‌బిఒ రామ్ రాజ్, కొండకిట్ట పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్ :** మదనపల్లె బసినికొండ వద్ద ఉన్న నగర వనాన్ని జిల్లా అటవీ శాఖ అధికారి ఆర్.జగన్నాథ్ సింగ్ పరిశీలించారు. పెంచుపాడు బీట్ పరిధిలోకి వచ్చే మదనపల్లె బసినికొండ నగర వనంలో సుమారు రూ. 2.5 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ పనులను పర్యవేక్షించి, త్వరితగతిన అభివృద్ధి పనులు పూర్తి చేయాలని మదనపల్లె ఎఫ్ఆర్ఒ జయప్రదరావు, డిఆర్ఒ మదన్ మోహన్ లను ఆదేశించారు. డిఎఫ్ఒవెంట ఎఫ్ఆర్ఒ జయప్రసాదరావు, డిఆర్ఒ మదన్ మోహన్ ఎఫ్‌బిఒలు త్యాగరాజు, చిట్టిబాబు, దీప ఉన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీధర్

'పల్లె పండుగ'లో పురోగతి సాధించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-రాయచోటి

పల్లె పండుగ పనులలో పురోగతి సాధించాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్‌లో వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అంగన్వాడీ కేంద్రాలలో మరుగుదొడ్లు, నీటి వసతి తదితర అంశాలపై పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరాశాఖ, ఐసిడిఎస్, ఎంపిడిఒలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పల్లె పండుగ పనులలో పురోగతి సాధించాలని, 100 శాతం పనులు గ్రౌండింగ్ అవ్వాలని అధికారులను ఆదేశించారు. ఎప్పటికప్పుడు సమీక్ష సమా వేశాలను నిర్వహించి పురోగతి సాధించేందుకు చర్యలు తీసుకో వాలన్నారు. పంచాయతీరాజ్ ఎస్ఇ, డ్వామా పీడీకి సూచించారు. జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో నీటి వసతి ఉండేలా చర్యలు తీసుకోవాలని గ్రామీణ నీటి సరఫరా అధికారి ప్రసన్న కుమార్‌కు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్ల ఏర్పాటుపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించి పురోగతి సాధిం చాలని పేర్కొన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ, ఐసిడిఎస్ పీడీలను ఆదేశించారు. సమావేశంలో పంచాయతీరాజ్ ఎస్ఇ దయాకర్ రెడ్డి, డ్వామా పీడీ వెంకట రత్నం, ఐసిడి ఎస్ పీడీ రమాదేవి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

బాల్య వివాహాలను నిర్మూలించాలి

ప్రజాశక్తి-రాయచోటి : బాల్య వివాహాలను నిర్మూలించాలని బాలల పరిరక్షణ అధికారి వెంకట రవికుమార్ పేర్కొన్నారు.శనివారం స్థానిక చెన్నముక్కపల్లె జడ్‌పి హైస్కూల్‌లో విద్యార్థులకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మం బాలల పరి రక్షణ అధికారి వెంకట రవికుమార్ మాట్లాడుతూ జిల్లాలో బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని అన్నారు. విద్యార్థులు బాల్య వివాహాలపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. విద్యార్థులకు మంచి స్పర్శ,చెడు స్పర్శ చెప్పారు. బాల్య వి వాహల నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జి హెచ్‌ఎం జయ్యత్తుల, స్థానిక మహిళా పోలీస్ లక్ష్మి, జిల్లా బాలలపరి రక్షణ విభాగం సిబ్బంది, సోషల్ వర్కర్ శైలజా, బి.సురేష్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

నూతన గ్రామ కమిటీలను బలోపేతం చేయాలి

ప్రజాశక్తి-పీలేరు: ఎంఆర్‌పిఎస్ నూతన గ్రామ కమిటీలను బలోపేతం చేయాలని ఎంఎస్‌పి జాతీయ నాయకులు సొట్ట నరేంద్రబాబు, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి దుడ్డు రామకృష్ణ తెలిపారు. మహా జననేత ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నూతన గ్రామ, మండల కమిటీల నిర్మాణం వేగవంతంగా జరుగుతోందని అన్నారు. స్థానిక టిటిడి కల్యాణ మండపంలో శనివారం ఎంఎస్‌పి పీలేరు నియోజకవర్గం బాధ్యులు గండికోట వెంకటేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఎంఆర్‌పిఎస్,ఎంఎస్‌పి అనుబంధ సంఘాల ముఖ్య నాయకుల సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథులుగా నరేంద్రబాబు, రామకృష్ణ, ఎంఆర్‌పిఎస్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు వై. రవీంద్ర, రాష్ట్ర కార్యదర్శి దుమ్ము చిన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహా జననేత మందకృష్ణ మాదిగ గత 30 సంవత్సరాలుగా అలుపెరగని పోరాట ఫలితంగా ఎస్‌సి వర్గీకరణ రాష్ట్రాల్లో అమలు చేసుకోవచ్చని సుప్రీంకోర్టు తీర్మానం హర్షించదగ్గ విషయమని అన్నారు. గ్రామ, మండల స్థాయి నూతన కమిటీల్లో యువతకు ప్రాధాన్యతనిస్తూ కమిటీల నిర్మాణం వేగవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో వై. రవీంద్ర దుమ్ము చిన్న, ఎంఎస్‌పి పీలేరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి గండికోట వెంకటేష్, ముల్లంగి రెడ్డప్ప, దొడ్డి వెంకటా చలపతి పాల్గొన్నారు.

మినీ గోకులాలు నాణ్యతతో నిర్మించాలి : ఎపిడి

ప్రజాశక్తి-తంబళ్లపల్లి : మండలంలో ఉపాధి హామీ ద్వారా చేపట్టిన మినీ గోకులం షెడ్ల నిర్మాణం పనులు నాణ్యతగా త్వరగా పూర్తి చేసుకోవాలని ఉపాధి హామీ ఎపిడి మధుబాబు సూచించారు. శనివారం ఆయన మండలంలో బుదలవారిపల్లె, ఇట్నేరివారిపల్లెలో జరుగుతున్న మినీ గోకులం నిర్మాణ పనులను పరిశీలించారు. ఆరు ఆవులకు మినీ గోకులం రూ.2.30 క్షలు ఇవ్వడం జరుగుతుందన్నారు. మండలంలో 49 మినీ గోకులం షెడ్లు మంజూరు అయ్యాయని పనులు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎపిఒ అంజ నప్ప, టెక్నికల్ ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

హౌస్‌హోల్డ్ మ్యాపింగ్ దరఖాస్తులను పరిశీలిస్తున్న డిపిఒ బాలకృష్ణారెడ్డి

గ్రామ సచివాలయంలో డిపిఒ ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-వీరబల్లి

మండలంలోని వీరబల్లి, మట్లి సచివాలయాన్ని శనివారం డిపిఒ బాలకృష్ణారెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా స్వర్ణ గ్రామ పంచాయతీ హౌస్ హోల్డ్ మ్యాపింగ్ దరఖాస్తులను పరిశీలించారు. వందకు పది శాతం దరఖాస్తులు మాత్రమే పూర్తి కావడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై శ్రద్ధ వహించి ఈనెల 30లోపు డేటా పూర్తి చేయాలని సూచించారు. మండలంలోని ఒక్కొక్క పంచాయతీ రోజుకి వందకు తక్కువ కాకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ విధంగా చేయని పంచాయతీ అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ తనిఖీల్లో ఇఒపిఆర్‌డి రామచంద్రారెడ్డి, పంచా యతీ అధికారి వరప్రసాద్, డిజిటల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రొఫెసర్ కల్యాణ్

ఎంసిఎ విద్యార్థులకు అవగాహన సదస్సు

ప్రజాశక్తి-మదనపల్లి

మదనపల్లె సమీపంలో గల మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో మాస్టర్ అఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగం వారు కళాశాల ఎంటర్ ప్రెన్యూర్ షిప్ డెవలప్‌మెంట్ సెల్ వారి ఆధ్వర్యంలో 'బిల్డింగ్ ఎ సక్సెస్ ఫుల్ కెరీర్ యాజ్ యాన్ ఎంటర్ ప్రెన్యూర్' అనే అంశం పై అవగాహన సదస్సు ను నిర్వహించినట్లు ప్రినిపల్ డాక్టర్ యువరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎస్‌వి ఇంజినీరింగ్ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ నల్లబాల కల్యాణ్ ముఖ్య అతిథి మాట్లాడారు. ఒక వ్యక్తి పారిశ్రామిక వేత్తగా ఎదగడానికి ఉన్న మెళకువలను వివరించారు. పరిశ్రమల ఏర్పాటుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో సహా య సహకారాలను అందిస్తున్నాయని అన్నారు. వాటిని విద్యార్థులు ఏవిధంగా అందిపుచ్చుకోవాలో తెలిపారు. ప్రయివేట్ విశ్వవిద్యాలయాలలో అందుబాటులో ఉన్న ఎన్‌బిఎ ఒఎస్, ఎంఇ, కెవిఐసి, ఎన్ఎస్ఐఇడిబి వంటి పథకాల గురించి తెలిపారు. ఆలోచనను రియాలిటీగా మార్చడానికి దృష్టి, వ్యూహం, పట్టుదల తరచుగా బహుళ రంగాలలో సహకారం అవసరమని అన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె కల్పన, విభాగాధిపతి డాక్టర్ ఎన్.నవీన్ కుమార్, ఎంసిఎ ఇడి సెల్ కో-ఆర్డినేటర్, కె.కవిత డాక్టర్ సి.శివరాజ్, విద్యార్థులు పాల్గొన్నారు.

పన్ను, పన్నేతర డేటా కోసం వెబ్ పోర్టల్

-కలెక్టర్ శ్రీధర్ చామకూరి

ప్రజాశక్తి-రాయచోటి : జిల్లాలోని గ్రామపంచాయతీల పన్ను, పన్నేతర డేటా కొరకు వెబ్ పోర్టల్ ఏర్పాటు చేసినట్లుగా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పొట్టల ద్వారా పంచాయతీల డేటా ప్రజలకు అందుబాటులో తీసుకురానున్నారని ఆయన పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, నూతనంగా ఏర్పాటు చేసిన వెబ్ అప్లికేషన్ swarnapanchayats.apcfss.in ద్వారా అన్ని గ్రామ పంచాయతీల పన్ను, పన్నేతర అసెస్‌మెంట్‌ల డేటాను పొందుపరిచే కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. ఈనెల 30 లోపు 100 శాతం డేటా ఎంట్రీ జరిగేలా చూసుకోవాలని గ్రామ పంచాయతీ పంచాయతీ కార్యదర్శులకు సూచనలు జారీ చేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలోని 501 గ్రామ పంచాయతీలలో గ్రామ పంచాయతీ ప్రొఫైల్ వివరాలను వెబ్ పోర్టల్‌లో పొందుపరిచామని అన్నారు. గ్రామ పంచాయతీల ద్వారా అవసరమైన రికార్డుల నవీకరణతో పాటు అదనపు సమాచారం సేకరణ 22వ తేది నాటికి అన్ని గ్రామ పంచాయతీలలో పూర్తి చేశామన్నారు. 3,55,921 అసెస్‌మెంట్‌లకు గాను 55,00ల అసెస్‌మెంట్‌లో పేర్కొన్న పోర్టల్‌లో డేటా ఎంట్రీ చేయడం జరిగిందన్నారు.

జనరల్ నాలెడ్జ్‌పై అవగాహన అవసరం

ప్రజాశక్తి-రాయచోటి

విద్యార్థి దశ నుంచే జనరల్ నాలెడ్జ్ పై అవగాహన కలిగి ఉండాలని ఆచి నాయుడు పేర్కొన్నారు.శనివారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల రాయచోటిలో కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం నిర్వహించారు.ఈ కార్యక్రమంను ప్రభుత్వ పాలిటక్నిక్, రోటరీ క్లబ్ వారు సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్ర్యమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ నిరుద్యోగ యువత ఇంగ్లీష్, రీజినింగ్, ఆప్టిట్యూడ్, సింపుల్ మాథెమాటిక్స్, జనరల్ నాలెడ్జ్ మొదలగునవి విద్యార్థి దశలోనే బాగా నేర్చుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో పోలీటెక్నిక్ ప్రిన్సిపల్ పి.శివశంకర్, రోటరీ క్లబ్ అధ్యక్షులు మనోజ్‌కుమార్, రోటరీ క్లబ్ ముఖ్యులు విశ్వజవహర్, సెక్రెటరీ శశిశేఖర, కోశాధికారి మహేష్‌రాజు, పోలీటెక్నిక్ ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆచి నాయుడు

క్రైం కార్నర్

విద్యార్థి ఆత్మహత్య

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లెలో శనివారం 8వ తరగతి విద్యార్థి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. వన్‌టౌన్ ఎస్ఐ అన్సర్‌బాషా తెలిపిన వివరాల మేరకు.. పట్టణంలోని బెంగళూరు రోడ్డు నక్కలదిన్నె తండాకు చెందిన శంకర్ కుమారుడు విష్ణువర్ధన్(14) తమ ఇంటిలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడని తెలిపారు. స్థానిక నెహ్రూ స్కూల్లో 8వ చదివే విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడంతో తీవ్ర కలకలం రేపుతోంది. ఆత్మ హత్యకు గల కారణాలు తెలియరాలేదు. ఎస్ఐ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మదనపల్లిలో మహిళ..

మదనపల్లె అర్బన్ : కుటుంబ కలహాలతో మహిళ ఆత్మహత్య చేసుకుంది. మదనపల్లె లో శనివారం జరిగింది. వన్ టౌన్ సిఐ ఎరిసావలి కథనం మేరకు.. పట్టణంలోని ఫైర్ స్టేషన్ సమీపంలో కాపురం ఉంటున్న ప్రైవేట్ వాహన డ్రైవర్ నరేష్ భార్య జ్యోతి (26) కుటుంబ కలహాలతో మనస్థాపం చెంది ఇంట్లోనే ఉరి వేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కుటుంబీకులు గమనించి బాధితురాలని వెంటనే స్థానిక జిల్లా ఆస్పత్రికి తరలించారు. వైద్యులు చికిత్స లు అందిస్తుండగానే మృతి చెందింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.